సాయంకాలం ఆరుగంటలవేళ- శివరామ్ చెరువు ఒడ్డున- ఒక రాతి మీద కూర్చుని- చెరువులో తలలూపుతున్న తెల్లటి తామరపూలను తదేక దృష్టితో చూస్తున్నాడు. ఆ దృశ్య మొకప్పుడు అతడికి ఉత్సాహాన్ని కలిగించేది. ఎన్నో తీయటి కలలకు ఆస్కారమయ్యేది.

కాని ఇప్పుడో?

అతడి గుండెలోని విషాదాన్ని కళ్లల్లోకి తెప్పిస్తోంది.

శివరామ్ ఒకచిన్న రాయిని చెరువులోకి విసిరాడు. రాయి నీటిలోకి దిగిపోతూ చిన్న సుడిగుండాన్నీ, దాని చుట్టూ అలలనూ సృష్టించింది. మరి కాసేపటికి ఆ అలలు అంతరించిపోయి, నీరు ఎప్పటిలా నిశ్చలంగా ప్రవహించటం చూశాడు.

ఈసారి మరొక పెద్ద రాయిని విసిరి చూశాడు. అది నీటిలోకి దిగిపోతూ మరింత పెద్ద సుడిగుండాన్నీ పెద్ద వలయాకారంలో అలలనూ సృష్టించి చాలాసేపు నీటిలో సంచలనాన్ని కలిగించింది.

అతడు మరొక రాయి విసరబోతుండగా ఒక బలమైన చెయ్యి భుజమ్మీద పడ్డది. ఆ చేతిమీద తన చేతి నుంచి వెనక్కు తిరిగి చూశాడు శివరామ్.



"రాంబాబూ. ఎప్పుడొచ్చావు? ఎంత కాలమయిందిరా నిన్ను చూసి?" పక్కన కూర్చోబెట్టుకున్నాడు.

"నేనీ ఊరు వచ్చి ఆరు నెలలయింది. కాని- వచ్చినప్పటి నుంచీ టూరు ప్రోగ్రాములతో సరిపోయింది. ఇంకా కుటుంబాన్ని తీసుకురాలేదు. ఇప్పుడిప్పుడే ఇళ్లు చూడటం మొదలు పెట్టాను. అది సరేగాని- నీవిక్కడున్నావేం? సెలవు మీద ఉన్నారా?"

పెద్ద కథ

మనశ్శాంతికి మందులా?

"దీర్ఘకాలపు సెలవు మీద ఉన్నాను."

"ఎందుకు? ఏమవసరం వచ్చింది? మా వదినె గారెక్కడున్నారు?"

"వదినెగారా? ఆమె ఎక్కడున్నదో తెలియదు. నీకు తెలుసుగా? అప్పుడు ఆమెకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది. మార్చటానికి ఎంతో ప్రయత్నించాము. కాలేదు. నేను కూడా వెళ్లి ఇల్లు కుదిర్చి వచ్చాను. వచ్చిన మూడోనాడే నన్ను మా ఇంటెలిజన్సు డిపార్టుమెంట్ వారు అండమాన్స్ వెళ్లమన్నారు. సంధ్యకు ఉత్తరం రాస్తూ- నేను త్వరలోనే సెలవు పెట్టి వస్తానని పురిటి సమయానికి తన దగ్గరే ఉంటాననీ తెలిపాను. కాని- కాని- నాకు సెలవు దొరకలేదు. నేను సంధ్యకు రాసిన ఉత్తరాలు తిరిగి వచ్చాయి. స్నేహితులకూ ఆమె ఆఫీసర్‌కూ జాబులు రాశాను. స్నేహితులకు ఆమె ఎక్కడున్నదీ తెలియలేదు. ఆఫీసర్ ఆమె అక్కడినుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నదని తను కొత్తగా వచ్చాననీ రాశాడు. నేను మా ఆఫీసర్‌తో నా సంగతంతా చెప్పి మళ్లీ అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకునేసరికి ఎనిమిదేళ్లు పట్టింది. అండమాన్స్‌కు వెళ్లటానికి ఎవరూ అంతగా ఇష్టపడరు. అందుకని ఇంత ఆలస్యమైంది. వచ్చినప్పటి నుంచీ ఎక్కే రైలు- దిగే రైలు. సంధ్య విషయం తెలియటం లేదు. నన్ను గురించి ఏమనుకుంటున్నదో? ఎక్కడుందో తెలియదు. ఈ తిరగటాలలో నా కాలు మడమ దగ్గర ఫ్రాక్చరయింది. దానికి ఆపరేషన్- వైద్యము జరిగింది. కాని బాగా నడవలేను."

"అందుకే ఈ చెరువు ఒడ్డున కూర్చున్నాను? నేను చాలాసేపటి నుంచీ నీ వెనక నిలబడి చూస్తున్నాను. నీ మనసెక్కడో ఉన్నదనీ, నీవు ఏ కారణం చేతనో సర్వమూ పోగొట్టుకున్న వాడిలా కనబడ్డావు. నీళ్లల్లో రాళ్లు వేసి నీటివంక చూస్తున్నావు. ఏం కని పెట్టావు?"

"అయ్యగారూ. చీకటయిందని నాయన చెప్పి రమ్మన్నాడు" ఒక పిల్లవాడు వచ్చి శివరామ్ ఎదుట నిలబడ్డాడు.

"శివరామ్. నీవింటికెళ్లు. రేపు కలుద్దాం. కాని- ఒక్క సంగతి జ్ఞాపకం ఉంచుకో. ఏ పని సాధించాలన్నా ధైర్యం కావాలి. జీవితంలో ఎన్నో కష్టాలొస్తాయి. అంతమాత్రాన క్రుంగిపోకూడదు. చూడు. సముద్రంలో కెరటం లేచినప్పుడు తలవంచాలి. కెరటం దాటిపోయిన తరువాత తల ఎత్తాలి. ఇది తెలుసుకుంటే ధైర్యమూ నిబ్బరమూ కలుగుతాయి. అన్నిటికీ నేనున్నానుగా. నీవు భారమంతా నా మీద పెట్టు. సంగతులన్నీ జరిగినవి జరిగినట్టుగా రేపు చెప్పు."

"రాంబాబూ. ఇంటికి వెళితే గుండె చెరువయిపోతుందిరా. రాత్రిళ్లు నిద్ర పట్టదు. కుంటుతూ ఇల్లంతా తిరిగి తిరిగి తెల్లవారుఝామునకు అలసిపోయి మంచానికి అడ్డంపడతాను" మెల్లగా లేచి కుంటుతూ అడుగులు వెయ్యసాగాడు శివరామ్.

"పూర్ ఫెలో. చిక్కి సగమయ్యాడు. మునుపటి ఉత్సాహం చురుకుదనం ఇప్పుడు లేవు. వీడు మళ్లీ కోలుకోవాలంటే ఆ సంధ్య కనపడాలి" రాంబాబు ఇంటిదారి పట్టాడు.

ఆ రాత్రి- పదమూడు సంవత్సరాల క్రిందట- శివరామ్‌కూ సంధ్యకూ మధ్య ప్రేమ అంకురించినదని తెలుసుకుని, తనూ మరొక స్నేహితుడూ కలిసి, రిజిష్టరు మారేజి చెయ్యటమూ, ఆ తరువాత అగ్నిసాక్షిగా మంత్రాలతో దేవాలయంలో పెళ్లి చేయటమూ రాంబాబు కళ్లల్లో మెదిలింది. సంధ్యకూ దగ్గరి వాళ్లెవరూ లేరు. శివరామ్‌కి ఉన్న తల్లి ఏడాది క్రిందట చనిపోయింది. అందుకే స్నేహితులంతా కలిసి సంధ్యకు మూడవ నెల రాగానే పెద్ద పార్టీ చేశారు. అప్పుడు- సంధ్యకు ట్రాన్స్‌ఫర్ ఆర్డరు వచ్చింది.

మరి- సంధ్య ఏమయింది?

ఆమె మోసం చేసే మనిషి కాదు. తనకు బాగా తెలుసు. దూరపు బంధువు కూడా.

ఆ మరునాడే ఇల్లు కుదుర్చుకొని భార్యను రమ్మని ఉత్తరం రాసి, రెండు రోజులయిన తరువాత రాంబాబు శివరామ్ దగ్గరకి వచ్చాడు.

గదిలో బల్ల ముందర కుర్చీలో కూర్చుని తల మీద చేతులు పెట్టుకుని ఉన్నాడు శివరామ్.

బల్లమీద కాగితాల దొంతర పడి ఉన్నది. వీటన్నిటినీ చదివిన తరువాత తల పట్టుకుని కూర్చున్నాడేమో?

వాటిని చేతిలోకి తీసుకుని విప్పి చూడాలనిపించింది. కాని అవి ఉత్తరాలయితే తను చూస్తే ఏమనుకుంటాడో? కొంతసేపు ఆలోచించాడు.

ఏమన్నా అనుకోనీ, అవన్నీ చదివితేనే గాని అతడి పరిస్థితి కొంతయినా తెలియదనుకుంటూ ఒక్కొక్కటి మడత విప్పి చదవటం మొదలుపెట్టాడు గది అవతలికి వెళ్లి.

"శివరామ్

ఇల్లు కుదిర్చి నన్ను ఈ యింట్లో దింపి వెళ్లావు. ఈ ట్రాన్స్‌ఫర్ మనిద్దరినీ విడదీసింది. ఉత్తరాలు రాస్తానన్నావు. నీవు ఈ ఊరికి బదిలీ చేయించుకుంటానన్నావు.



...వు? నీవు కట్టిన
...ట్టిన ఉంగరం చూసు
...ం కోసం ఎదురు చూస్తు
మునిగిపోయి, నన్ను మరిచి
నీవు ఇక్కడి నుంచి వెళ్లినప్పటి
...మేమి చేశావో డైరీ రాసి పంపు
...వు. రాయవూ? అదంతా చదువు
...టూ నీవు నాపక్కన ఉన్నట్టే భావించు
...ని కాలం గడుపుతాను. శివరామ్. రాస్తావు కదూ?

నీ సంధ్య."

"అయితే సంధ్య అక్కడి నుంచి ఉత్తరా రాసిందన్నమాట. పిచ్చి పిల్ల. ప్రాణానికి ప్రాణమిచ్చే రకం" అనుకుంటూ మరొకటి తీశాడు.

"శివరామ్

నీవు నిజంగా మారి పోయావు. కాని- నన్ను మరిచిపోతే నేనింతగా బాధపడను. కాని మనకొక పాప పుట్టబోతున్నదని తెలిసి కూడా ఇట్లా చేస్తావా? నీకు నేను రాసిన ఉత్తరమొకటి తిరిగి వచ్చింది. నీవెక్కడున్నావో తెలపమని నీ స్నేహితులకు రాశాను. ఎవరూ జవాబు రాయలేదు. నీవక్కడలేవా? పక్క ఊరికి కూడా రాసి చూశాను- ఒకటి కాదు నాలుగు ఉత్తరాలు... ఈ పిచ్చిదానికి జవాబు రాయట మెందుకనుకున్నావా? అదంతా పోనీ. ఇప్పటికయినా రాస్తావా?

నీ సంధ్య"

"శివరామ్

నేను నీకు రాసిన ఉత్తరాలన్నీ క్షేమంగా నలిగిపోకుండా తిరిగి వచ్చాయి. నీవు ఒకసారి మీ అమ్మ విజయవాడలో కొంచెం ఊరికి దూరంగా ఇల్లు కట్టించిందనీ, నీవా యింటి నిచూడక ముందే కృష్ణా పుష్కరాలలో కృష్ణా నదిలో స్నానం చేస్తూ కొట్టుకుపోయిందనీ

మనశ్శాంతికి మందులా?

చెప్పావు. ఆ యిల్లు తాళం పెట్టి కాపలా దారుని పెట్టాననీచెప్పావు. ఇక నుంచీ నా ఉత్తరాలు పాతవీ, కొత్తవీ ఆ యింటి ఎడ్రస్‌కే వెళ్తాయి. చదువుకో- అక్కడికి వెళ్లినప్పుడు.

నీ సంధ్య"

ఊరి పేరు లేదుగాని ఉత్తరాలు రాస్తూనే ఉన్నది సంధ్య.

"శివరామ్

ఒక రాత్రివేళ- నింగికీ నేలకూ దారాలు కట్టినట్టు కుంభ వర్షము కురిసే సమయంలో నీకు ఒక మగపిల్లవాడు పుట్టాడు. నెలరోజులు కాగానే సెలవయిపోతుంది ఇక్కడి నుంచి బదిలీ చేయించుకుంటాను. ఎందుకంటే లేడీ డాక్టర్ నన్ను అనుమానంగా చూడడం మొదలు పెట్టింది. పేరు, ఉద్యోగం, వయసూ రిజిస్టరులో రాసుకుని పిల్లవాడితో కూడా నాకు ఫొటో తీసింది. పోలీసు రిపోర్టుకు కావలసినదంతా సేకరించింది. కాని- నేను బేబీతో వెళ్లిపోతాను. పిల్లవాడు ఏడు పౌండ్లు. ఎడమచేతికి ఆరవ వేలుంది. కుడి చెవికి వెనకగా నల్లటి పుట్టుమచ్చ. డాక్టరు పేరు మంగళ, ఆమెది ప్రయివేటు నర్సింగ్‌హోమ్. మనిషి చాలా మంచిది. విసుగు లేకుండా ఓపికతో పని చేస్తుంది. ముందు జాగ్రత్తకోసం తను కూడా ప్రక్కన నిలబడి హెడ్ నర్స్ చేత ఫొటో తీయించి రిజిష్టరులో అందరివీ అంటిస్తుంది. కాని- నాకేం భయం? తాళి కట్టించుకున్నదాన్ని. నీవు నేను కట్టలేదంటే



నీ స్నేహితులే నాకు సాక్షులు.

నీ సంధ్య."

"శివరామ్‌గారూ!

కొడుకు పుట్టాడని రాసినా మీలో చలనం కలుగలేదు కదూ? సరే మీ బాబును మీ యింట్లోనే అప్పగిస్తాను. నేను పెంచితే పిల్లవాడికి అపఖ్యాతి రావచ్చు. వాడు మీ పోలికే కనుక ఎవరూ అనుమానించరు. పైగా తల్లి లేని పిల్లవాడన్న సానుభూతి లభిస్తుంది.

సంధ్య."

రాంబాబు ఉత్తరాలు చదివి మళ్లీ మడత పెట్టి శివరామ్‌బల్లమీద పెట్టాడు.

పదమూడేళ్లు గడిచిన తరువాత సంధ్య కోసం ఎక్కడని వెదకటం? ఇప్పుడు ఉద్యోగం చేస్తున్నదో లేదో?

పిల్లవాడిని శివరామ్ ఇంట్లో అప్పగించానని స్పష్టంగా రాసిందే? ఎవరికి అప్పగించింది?

రాంబాబు గిరున వెనక్కు తిరిగి వాకిట్లోకి వచ్చాడు.

గేటుకు దగ్గరగా కూర్చుని కోటయ్య పొగాకు కాడలు ఝాడించి చుట్ట చుట్టుకుంటున్నాడు. రాంబాబును చూడగానే లేచి నిలబడ్డాడు.

"మీ అయ్యగారు రాకముందు ఇంటికి ఎవరయినా వచ్చారా?"

"ఎవరూ రాలేదు బాబయ్యా".

"ఆడవాళ్లెవరూ రాలేదా బిడ్డనెత్తుకుని?"

"రాలేదు"

"నిజం చెప్పు? నీవు ఈ అయ్యగారి ఇంట్లో ఎంత కాలం నుంచీ ఉంటున్నావు?"

"అమ్మగారు ఇల్లుకట్టించేటప్పటి నుంచీ ఉన్నానండి. అమ్మగారికి నేనంటే ఎంతో నమ్మకమండి. ఆరి తమ్ముడుగారి ఊరి నుంచి పిలిపించుకున్నారండి."

"ఆమె ఎవరో ఇక్కడికి వచ్చి పసిపిల్లవాడిని అప్పగించి వెళ్లిందని తెలిసింది. ఎవరికి అప్పగించింది? ఇంటికి నీవేగా కాపలాదారుడివి?"

"ఆ మాట నిజమేనండి. అమ్మగారు పోయిందగ్గరనుండీ నేనే ఈ యింటినీ తోటనూ చూసుకుంటున్నానండి. అయ్యగారు వచ్చినప్పటి నుంచీ వంట కూడా చేస్తూ ఆరి పనంతా చేస్తున్నానండి".

"అయ్యగారు లేనప్పుడు ఉత్తరాలేమయినా వచ్చాయా? దీనికయినాసరైన జవాబు చెప్పు?"

"ఉత్తరాలు వచ్చినమాట నిజమేనండి. వాటిని నేనేం చేసుకుంటానండి? నాకు సదువు రాదు బాబయ్యా. ఆ గోడకు అమ్మగారు ఉత్తరాలకని ఒక గూడు కట్టించి చిన్న తలుపు పెట్టించారు. తలుపు లాగితే వస్తుంది. అయ్యగారు వచ్చినాక రంగులేయిం

చారండి. రంగులాళ్లు అవన్నీ తీసి అయ్యగారి కిచ్చారండి."

"మరి- అయ్యగారు రాగానే నీవెందుకు తీసి యివ్వలేదు? పోనీ ఆ గూట్లో ఉత్తరాలున్నాయని ఎందుకు చెప్పలేదు?"

"ఆ గోడకు గూడు ఉన్నదని నాకు తెలియదుబాబయ్యా. మొన్న రంగులాళ్లు చూసి చెప్పే వరకు నాకు తెలియదండి."

"ఆ, ఉత్తరాలు ఎవరు పెట్టారు ఆ గూట్లో? అదయినా నిజం చెప్పు?"

"బాబయ్యా. నాకుతెలవదండి. నాకు మద్దైనాళ కనుమలిగిపోతదండి. పోస్టు జవానుకు అమ్మగారు చెప్పి వెయ్యమన్నారేమో నాకు తెలవదండి."

"నీ పేరు కోటయ్యన్నావు కదూ? నీవు ఒక్క మాటయినా నిజం చెప్పటం లేదు. నేను మీ అయ్యగారితో చెప్పి పోలీసులను పిలిపిస్తాను. వాళ్లే నీచేత అన్నీ చెప్పిస్తారు. పిలవమంటావా?" గద్దించాడు రాంబాబు.

"నేను తప్పు చెయ్యలేదు బాబయ్యా. ఆళ్లు వచ్చినా ఇదేమాటండి."

రాంబాబు అతడి నిబ్బరానికి ఆశ్చర్యపడ్డాడు.

సాయంకాలం నాలుగు గంటలకు వాకిటి వరండాలో శివరామ్ రాంబాబు కూర్చుని మాట్లాడుకుంటుండగా కోటయ్య కాఫీ, టిఫిన్ తెచ్చి బల్లమీద పెట్టాడు.

"తినుకో. చల్లారిపోతాయి. అట్లా చూస్తూ కూర్చుంటావేం? నీకు నిజంగా పిచ్చి పట్టిందిరా శివరామ్. నీతో చాలా సంగతులు చెప్పాలి. నీవు ధైర్యం తెచ్చుకో- అలా చెరువు గట్టుకేసి వెళ్దాం. వస్తావా?"

రాంబాబు కోటయ్య విషయం శివరామ్‌తో ఆలోచించాలనుకున్నాడు.

చెరువు గట్టు మీద ఇద్దరూ కూర్చున్నారు. శివరామ్ దృష్టి మళ్లీ ఆకుల మధ్యనున్న తామరపూల దృశ్యం మీదికి పోతోంది.

"నిన్ను ఇక్కడికి తీసుకువచ్చింది మాట్లాడటానికి" శివరామ్ ముఖం తనవైపుకు తిప్పుకున్నాడు రాంబాబు.

"నీకు కోటయ్య మీద బాగా నమ్మకం ఉందా?"

"పని బాగా చేస్తున్నాడు. ఇంట్లో వస్తువులు ఏమీపోవటం లేదు. నా విషయం శ్రద్ధగా కనుక్కుంటున్నాడు. పనివాళ్ల దగ్గర్నుంచి అంతకంటె, ఇంకా ఏం ఆశిస్తాం?"

"నీ బల్ల మీద ఆ కాగితాలేమిటి? మధ్యాహ్నం వాటిని ముందర పెట్టుకుని, తల పట్టుకుని కూర్చున్నావు?"

"అవి సంధ్య రాసిన ఉత్తరాలురా. ఆ గూట్లో పడి ఉన్నాయట. మొన్న బయట పడ్డాయి."

"చదివావా?"

"అందుకే ఈ వేదన."

"అందుకు ఏం చేస్తావు ఇప్పుడు?"

"ఎక్కడని వెతకను? ఎవరినని అడగను?"

రాంబాబు తను ఆ ఉత్తరాలు చదివినట్లు చెప్పదలచుకోలేదు. కర్తవ్యమేమిటో కూడా తోచని శివరామ్‌ను చూస్తే రాంబాబుకు జాలి కలిగింది. కొంతసేపు అతడికి చిన్నప్పటి విషయాలేవో చెప్పి కాలక్షేపం కలిగించాడు.

ఇద్దరూ లేచి ఇంటికి వస్తుండగా దారిలో రాంబాబు అడిగాడు- "నీవు ఈ నిర్వేదమూ నిస్పృహలో పడి, వాటినెదుర్కోలేక మదిరకు అలవాటు పడలేదు కదా? నేనడిగినందుకు మనస్సు నొచ్చుకోకు. ఈ రోజుల్లో ఉల్లాసానికి కొందరు, విచారాన్ని కష్టాలనూ మర్చిపోవడానికి కొందరు దానికి బానిసలయిపోతున్నారు."

"అన్ని బాధలూ మరిచిపోవటానికి అలవాటు చేసుకుంటారు. కాని- నాకు సంధ్యను కలుసుకోవాలనీ ఆ పిల్లవాడిని చూడాలనీ ఆకాంక్ష ప్రబలంగా ఉంది. ఎంత కష్టమైనా వెతకాలనీ కలుసుకోవాలనీ ఉంది కాని- మరిచిపోవాలని లేదు. అందుకని ప్రతినిమిషమూ అప్రమత్తతో నిరీక్షిస్తున్నాను. నాకు అటువంటి ఆలోచనలు కూడా రావు."

రాంబాబు పదిహేను రోజులపాటు కనపడకపోయేసరికి శివరామ్‌కు పిచ్చెక్కినట్టుగా ఉంది. స్నేహితుడు చివాట్లుపెట్టినా- మందలించినా- అంత బాధనిపించదు. అతడు ఎట్లా మాట్లాడినా మనసు కొంత ఉపశమించేది.

ఇరవై రోజుల తరువాత రాంబాబు వచ్చినట్టు తెలిసింది శివరామ్‌కు. తన కార్డు లోపలికి పంపించి వెళ్లిపోయాడు రాంబాబు. ఆ సాయంకాలం వరకూ శివరామ్‌కు క్షణమొక యుగంగా గడిచింది.

"ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లావు?" చిన్న పిల్లవాడు అలిగినట్టుగా ముఖం పెట్టాడు శివరామ్. రాంబాబును చూడగానే.

"నేను ఎక్కడికీ వెళ్లకుండా నీ ముందరే కూర్చుంటే నా ఉద్యోగం ఎలా చేస్తాను? అలా కొన్ని ఊళ్లు తిరిగి వచ్చాను." అన్నాడు రాంబాబు.

రాంబాబు సంధ్య ఉత్తరాలలో రాసినట్టుగా శివరామ్ ఆమెకు ఇల్లు కుదిర్చిన ఊరి నుంచి, ఒకొక్కరినే అడుగుతూ, ఆమెకు పురుడు వచ్చిన ఊరు చేరుకుని మెటర్నిటీ హోమ్‌కు వెళ్లి డాక్టర్‌తో మాట్లాడాడు. సంధ్య పేరు చెప్పాడు.

ఆమె ఆ రోజు విరామమన్నది లేకుండా పని చేసి చాలా అలసిపోయి ఉన్నది. ఆ సాయంత్రం వరకు మరో నాలుగు పురుళ్లు వచ్చేటట్టుగా ఉన్నాయి. రాంబాబును మరు

క్రీడారంగం క్విజ్

(1) భారతదేశానికి టెస్ట్ క్రికెట్ ఆడిన అతి చిన్న వయస్కుడెవరు?
(2) గౌరవ డాక్టరేట్ పొందిన ప్రథమ భారతీయ క్రికెటర్ ఎవరు?
(3) 8వ ఆశియా ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీల్లో 'క్రీడాజ్యోతి' వెలిగించిన క్రీడాకారులెవరు?
(4) ఆశియా క్రీడలలో మొట్టమొదటి బంగారు పతకం సాధించిన భారతీయ వనిత ఎవరు?
(5) ఈ సంవత్సరం 'జూనియర్ ఆస్ట్రేలియన్ ఓపెన్' పోటీలో సంచలనం సృష్టించిన భారతీయ బాలుడెవరు?
(6) అయిదుసార్లు 'మిస్టర్ ఆశియా' మరియు ఒకసారి 'మిస్టర్ యూనివర్స్' గెలిచినదెవరు?
(7) అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మొదటి భారతీయ బాలిక ఎవరు?
(8) 'ఇంగ్లీషు ఛానల్'ను అత్యంత వేగంగా (తక్కువ సమయం) ఈదిన ఆశియా వ్యక్తి ఎవరు?
(9) 'గ్రాండ్ మాస్టర్ నార్మ్' పొందిన భారతీయ వనిత ఎవరు?
(10) "బీస్ట్ ఆఫ్ ప్రాగ్" అని ఎవరిని అంటారు?

— వై.

(జవాబులు ఈ సంచికలో నే)



“శివలింగార్చన”; “శివభక్తి పరీక్ష!”

శ్రీశైల దేవాలయ ప్రాకారశిల్పం

ఫోటో: వి. పూర్ణానంద శర్మ

కళ్లతో నడుస్తున్నా!

నేను కాలుపెట్టిన చోటు
నాదన్నాడు రాముడు!
కాదు నాదే
బాబరు నాటిదన్నాడు భాయీ రహీమ్!
ఇరువురు నాకాళ్లపై కన్నేసి వుంచారు
ఈశ్వరఅల్లా తేరేనామ్‌కు శిలువ సిద్ధంచే
శారు!
ఊటిలో ఉత్తరాది గజల్ ఊడలు దిగింది...
ఢిల్లీలో దక్షిణాది‘భరతం’దర్బారెక్కింది!
కాశ్మీర్ యాపిల్
కన్యాకుమారీ దాకా కాళ్లుసాపింది!
ఈనేల ఎవరు తెచ్చినది
ఆనేల ఎవరు యిచ్చినది?
గిరాగిరా తిరిగే భూమికీ
జలజలా పారే నీటికీ
బిరబిరా ప్రాకే గాలికీ
గిరిగీయడం ఎవడితరం?
గాంధారీ నయనాల కేమి తెలుసు
సింధుత్రయం బిందువైన సొగసు?
ఇంగితజ్ఞానం లోంచి యీశ్వరుడు మాయ
మైనచోట
అడుగుపెడ్తే ఏమొస్తుందో తంటా!
అందుకే-
కాళ్లు భుజాన వేసుకొని
కళ్లతో నడుస్తున్నా
పశువుతో, పక్షితో మనిషిని కొలుస్తున్నా!!

-జీప్సీ

నాడు రమ్మన్నది.

మరునాడు రాంబాబు వెళ్లేసరికి చేతులు తుడుచుకుంటూ డాక్టర్ వరండా లోకి వచ్చిందప్పుడే.

రాంబాబు ఆమెకు నమస్కారం చేసి వచ్చినపని చెప్పాడు. ఆమె సాధారణంగా తన రిజిస్టర్‌ను ఎవరి చేతికీ ఇవ్వదు. ఆఫీసు గదిలోకి అతడిని తీసుకువెళ్లి “మీరిలా కుర్చీలో కూర్చోండి. నేను రిజిస్టరు తిరగ వేస్తాను” అంటూ బల్లమీదున్న రిజిస్టరులో పేజీలు తిప్పుతూ-

“మీరామెను గుర్తు పట్టగలరా?” అడిగింది.

“గుర్తు పట్టగలను కాని మనిషి ఉంటే గదా?”

డాక్టర్ నవ్వుకుంది. “పదేళ్లకు పైగా జరిగిన సంగతి నేనెట్లా చెప్పగలననుకుని వచ్చారు? ఒక వేళ ఆమె ఇక్కడే పురుడు పోసుకున్నా ఇంతవరకూ ఇక్కడే ఉంటుందనుకుని వచ్చారా? అసలు ఐదవరోజే పంపించేస్తాను. ఎవరోగాని పది రోజుల వరకూ ఉండరు” అంటూ రిజిస్టరులో ఒక పేజీలో

మనశ్శాంతికి మందులా?

వేలు పెట్టి చూసింది.

“మీకు ఆమె బంధువా? ఆమెను మీరే వచ్చి ఇంటికి తీసుకువెళ్లారా?”

“ఆమె నా స్నేహితుడి భార్య అని సంగతంతా వివరించి చెప్తూ ఆమె ఎక్కడున్నదో తెలియటం లేదు. నా స్నేహితుడు ఇంచుమించుగా పిచ్చివాడైనాడు” అన్నాడు.

“అయితే ఈ ఫోటోను చూడండి. ఈ ఫోటోలో ఉన్న ఆమె పేరు కూడా సంధ్యే.” వేలు పెట్టి చూపించింది.

రాంబాబు ఫోటోను గుర్తు పట్టి పురిటికి సంబంధించిన వివరాలు తన డైరీలో రాసుకున్నాడు.

“డాక్టర్. ఈ ఫోటో కాపీ ఒకటి నాకిప్పించగలరా?” అర్థించాడు.

“నా దగ్గర ఒకే ఒక కాపీ ఉంది. నెగిటివ్ ఇస్తాను. మీరు మళ్లీ నాకు అందజేయాలి” గంభీరంగా అన్నది.

“ఫోటోగ్రాఫర్ ఇవ్వగానే మీకు అందజేస్తాను.” ఆమెకు కృతజ్ఞతలు చెప్పి బయలుదేరాడు. ఇంత సులభంగా పనిపూర్తి అవుతుందని అతడనుకోలేదు కాని- ఆమె ఎక్కడున్నదో తెలుసుకోవాలి” నొసలు రుద్దుకున్నాడు.

ఆ రోజే అతడు ఆఫీసుకు వెళ్లి సంధ్యను గురించి వాకబ్ చేశాడు. అక్కడ ఆఫీసర్ “ఇన్ని సంవత్సరాల ఫైళ్లు వెతకటం సాధ్యం కాదు. అయినా ప్రయత్నిస్తాను. బహుశః పదిరోజులు పట్టవచ్చు” అన్నాడు.

రాంబాబు క్లార్కు చేతిలో పాతిక రూపాయలు పెట్టి ఫైలు తియ్యమని చెప్పి, ఫోటోగ్రాఫర్ దగ్గరికి వెళ్లాడు.

ఆ ఊళ్లోనే అతడికి నాలుగు రోజులు పట్టింది పని కావటానికి. అక్కడి నుంచి బస్సులో ఆరుగంటలు ప్రయాణం చేస్తే రైల్వే స్టేషన్ వస్తుంది. అక్కడి నుంచి పన్నెండు గంటల ప్రయాణం చేస్తేగాని తనకు లభించిన సమాచారాన్ని మిత్రుడికి అందజేయలేదు.

(ముగింపు పైవారం)

పెద్ద కథ

మనశ్శాంతికి మందులా?



(గతసంచిక తరువాయి)

రాంబాబు బస్సులోనుంచి దిగి, హోటల్లో భోజనం చేయటానికి వెళ్లాడు. అప్పటికే బల్లల మీద విస్తళ్లు వేశారు. కుర్చీల మీద అంతా కూర్చున్నారు. ఒక కుర్చీ మిగిలింది. వెళ్లగానే చటుక్కున దాని మీద కూర్చున్నాడు. రైలు వేళకు స్టేషన్‌లో ఉండాలంటే ఇక్కడి నుంచి త్వరలో బయటపడాలి. వడ్డన ఆలస్యమవుతున్నదని విసుగేస్తోంది అతడికి.

"ఏమండీ డ్యూటీలో జాయిన అయ్యారా?"



"అయ్యాను. ఏకాస్త ఆలస్యం జరిగినా ఆర్డరు మారిపోతుంది. ఇది అనుకోకుండా వచ్చిన ప్రమోషన్. మా ఆవిడ హాస్పిటల్లో ఉంది. పురుడొచ్చి మూడు రోజులే అయింది. పక్కింటి వాళ్లకు చెప్పి, వచ్చి చేరిపోయాను."

"ఇది కొద్ది నెలలే అనుకోండి. ఆ సీనియర్ ఆఫీసర్ ఒంట్లో బాగాలేక సెలవు పెట్టింది అదీ రెండు నెలలే."

రెండవ అతడి ముఖంలో రంగులు మారాయి.

"పాపం ఎప్పుడూ దిగులుగా కనబడేది. ముఖం చూస్తే ఏదో పోగొట్టుకున్నట్టుండేది."

"ఆమె యిప్పుడు ఇక్కడే హాస్పిటల్లో ఉందిట. మతి లేనట్టు మాట్లాడుతుందట."

రాంబాబు వెంటనే లేచి చెయ్యి కడుక్కొని హాస్పిటల్‌కు కాలి నడకన బయలుదేరి, దారి మధ్యలో బండి కుదుర్చుకుని వెళ్లాడు. అతడు వెళ్లేసరికి హాస్పిటల్ గేటు మూసి ఉంది. కునికిపాట్లు పడుతూ కూర్చున్నాడు స్టూలు మీద వాచ్‌మెన్. అతడు లోపలికి వెళ్లనివ్వడు. రాంబాబు ఆ సమీపంలో ఉన్న ఫుట్‌పాత్ మీద గోడకానుకుని కూర్చున్నాడు.

వేకువ ఝామున నర్సులూ ఆయాలూ లేచి ఇటు అటు తిరుగుతూ కేకలు పెట్టటం అతడికి వినబడుతూనే ఉంది. తెల్లవారి ఏడు గంటలకు నైట్ వాచ్‌మెన్ వెళ్లాడు. కొత్త వాచ్‌మన్ వచ్చాడు.

తన బంధువుకు చాలా సీరియస్‌గా ఉన్నదని అతడికి చెప్పి లోపలికి వెళ్లాడు రాంబాబు. కాని- ఎటు వెళ్లాలి? నర్సులను ఏమని అడగాలి?

ఒకరిద్దరు నర్సులను అడిగితే తెలియదన్నారు.

ఫిమేల్ వార్డు వరండా దగ్గర నిలబడి, ఆ వార్డులోకి వెళ్తున్న డాక్టర్‌నడిగాడు.

"నా వెంట రండి. పేషంటును చూపిస్తే చెప్పగలుగుతాను" ఇద్దరూ మంచాల మధ్య నుంచినడిచి వెళ్లుతున్నారు. అప్పటికే ఒక మంచం దగ్గర నర్సులూ ఆయాలూ చేరి ఘర్షణ పడుతున్నారు.

"హార్టు పేషంటు కోసం తెచ్చి పెట్టిన పెథిడిన్ సీసా లేదు. పది గంటలకు డాక్టర్ వచ్చి అడిగితే ఏం చెప్పాలి? మీరంతా ఆ గదిలో ఏదో పని మీద తిరుగుతూనే ఉన్నారు. ఇది మొదటిసారి కాదు. ఇది మూడో సీసా ఈ నెలలో." అరుస్తోంది హెడ్ నర్స్.

డాక్టర్ వెళ్లివాళ్ల మధ్యన నిలబడి "మళ్లీ పోయిందా? నాకు ఈ పేషంట్‌ను చూస్తే అనుమానంగా ఉంది. ఈమె వచ్చినప్పటి నుంచే పెథిడిన్ సీసాలు పోతున్నాయి. మీలో ఎవరో ఆమెకు అందిస్తున్నారని నా అనుమానం. ఆ ఇంజక్షను కూడా ఇస్తున్నారు. లేకపోతే ఈ పేషంటు కాళ్లూ చేతులూకొట్టుకుని ఏడ్చేది. ఇప్పుడు ప్రశాంతంగా పడుకుంది చూడండి"

నర్సులందరూ ముఖాలు ముడుచుకున్నారు. హెడ్ నర్స్ నడుమ్మీద చేతులు పెట్టుకుని నిలబడ్డది.

"ఈ వార్డు పెద్ద డాక్టరికి చెప్పండి. ఆయనే వాళ్లమీద చర్య తీసుకుంటాడు" డాక్టర్ ముందుకు వెళ్లాడు.

రాంబాబు ఆ పేషంటు ముఖం పరి

శిలవగా చూశాడు. సంధ్యను చూసి చాలా రోజులయింది. సంధ్య పోలికలు జ్ఞాపకం తెచ్చుకుని ఆమె ముఖంలో వాటిని వెదకటం మొదలు పెట్టాడు.

ఆమె నల్లబడిపోయింది. కళ్లు గుంటలు పడ్డాయి. చెంపలు లోతుకుపోయాయి. తల వెంట్రుకలు చాలా వరకూ ఊడిపోయాయి. గుర్తు పట్టటం చాలా కష్టమనిపించింది.

సంధ్య ముఖంలోకి చూస్తూ అతడు పన్నెండు గంటల వరకూ మంచం దగ్గరే ఉన్నాడు. ఆమె కనురెప్పలు కదలగానే మెలుకువ వచ్చిందని లేచి నిలబడ్డాడు. సంధ్య కళ్లు తెరిచింది. కాని- ఆమె ముఖంలో ఏదో బాధ పడుతున్న ఛాయలు గోచరించాయి. కొంత సేపటికామె మూలుగుతూ ఇటూ అటూ పొర్లింది. క్రమంగా మూలుగు ఏడుపులోకి దిగింది.

"మళ్లీ లేచావా?" అంటూ దగ్గరికి వచ్చిందివార్డు నర్సు.

ఏడుస్తూనే "సిస్టర్ ఒక్కసారి- ఈ ఒక్కసారికే అడుగుతున్నాను తెచ్చిపెట్టవూ? అది లేకపోతే నా ప్రాణం పోతున్నట్టుంటుంది! ప్లీజ్ ఈ ఒక్కసారి సహాయం చెయ్యవూ?" దీనంగా వేడుకుంది.

నర్సు రాంబాబును చూస్తూ "మీరు ఈమె కోసమేవచ్చారా?" అడిగింది.

"అవును."

"ఈమెకు ఇవ్వవలసిన మందులిచ్చారు. మందులు పని చెయ్యకుండా ఏవేవో డ్రగ్స్ తీసుకుంటుంది. మీరు ఇంటికి తీసుకు వెళ్లి జాగ్రత్తగా కాపాడుకోండి. నేనిప్పుడే డాక్టర్ని పిలుచుకు వస్తాను. ఎప్పటి మంచో డిస్చార్జి చేస్తానంటున్నారు. పాపం. ఒంటరిది. ఎక్కడికి పోతుందని ఆగారు" అన్నది.

సంధ్యకు నిద్ర రావటానికి ఒక ఇంజక్షన్ ఇప్పించి, ఆమె మత్తులో ఉండగా టాక్సీలో తీసుకువచ్చాడు రాంబాబు.

ఊరి ముందరికి రాగానే "ఈమెను ఇంటికి తీసుకువెళ్లి ఏం చెయ్యాలి? ఈమె మత్తు మందులకు అలవాటు పడిందని ముందే చెప్పి, తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా డాక్టర్లకూ నర్సులకూ చెప్పి హాస్పిటల్లో చేర్పిస్తే మంచిది" అనుకుంటూ ఆ ఊరి హాస్పిటల్లో చేర్పించి ఆమె పరిస్థితిని వివరించాడు డాక్టర్‌కు.

"ఇన్నాళ్లెక్కడికి వెళ్లావు చెప్పు రాంబాబూ! నీతో మాట్లాడుతూ ఉంటే మనసులోని భారమంతా తగ్గిపోయి, తేలికగా అయేది. నన్నొదిలి పెట్టి వెళ్ళటానికి నీమనసెట్లా వచ్చింది" శివరామ్ రాంబాబును గుంజి కూర్చోబెట్టాడు.

అతడి చూపులు జాలిగొల్పుతున్నాయి. మాటలు దైన్యాన్ని జాలువారుస్తున్నాయి.

"రోజూ అన్నం తింటున్నావా? రాత్రిళ్లు నిద్రపోతున్నావా? నిన్ను చూస్తుంటే రెండూ లేనట్టున్నాయి. నాకు ఉద్యోగ ధర్మం ఉందని మర్చిపోయావా? నా సంసారం ఏమయిందో చూసి రావద్దా? ఇప్పుడు. నా ఎదుట భోజనం చేసి ఒక గంటసేపు రెస్టు తీసుకో. నేను మళ్లీ వస్తా" అంటూ రాంబాబు బైటికి వెళ్లిపోయాడు.

హాస్పిటల్లో ఉన్న సంధ్య ఇక్కడ కూడా గొడవ చేయటం మొదలుపెట్టింది. రాంబాబు ఆమె గత చరిత్రంతా చెప్పి, నర్సులనూ డాక్టర్లనూ మరొకసారి హెచ్చరించి ఆ సాయంత్రానికి శివరామ్ ఇంటికి వచ్చాడు. శివరామ్ అప్పటికే చెరువుగట్టుకు వెళ్లాడు. వచ్చే వేళయింది.

"కోటయ్యా"

మూడు పిలుపులకు గాని బైటకి రాలేదు.

"కోటయ్యా. నీ కొడుకు ఎప్పుడు పుట్టాడు? ఇప్పుడెన్నేళ్లు?"

"మాకు లెక్కలేం తెలుస్తాయి బాబూ. పన్నెండు పదమూడు ఉండవచ్చు."

"తల్లి కనబడదేం?"

"లేదండి"

"నీ కొడుకు ఇంట్లో ఉన్నాడా?"

కోటయ్యకు పిల్లవాడిని గురించి రాంబాబు ఎందుకు అడుగుతున్నాడో నన్న అనుమానం వచ్చింది.

"ఎక్కడున్నాడో పిలు." గట్టిగా అడిగాడు.

కోటయ్యకు పిలవక తప్పలేదు. పిల్లవాడు మాసిన షర్టూ చిరిగిన నిక్కరు చేతులు నులుపుకుంటూ వచ్చాడు

అంతలో శివరామ్ బయటనుంచి వచ్చాడు. రాంబాబు జేబులో నుంచి ఫొటో తీసి పిల్లవాడినీ ఫోటోనూ పరికించి చూస్తున్నాడు. ఫోటోలో సంధ్య ముఖం స్పష్టంగా కనిపిస్తోంది. పిల్లవాడి చెయ్యి పట్టుకుని ఆరో వేలు చూశాడు. పుట్టు మచ్చలు చూసి తన అనుమానాన్ని ధృవపరుచుకున్నాడు.

"శివరామ్. వీడు నీ కొడుకు. ఈ ఫోటో గుర్తులూ నర్సింగ్ హోమ్ డాక్టరిచ్చింది. ఆమెతో మాట్లాడి ఈ ఫోటో తెచ్చాను."

శివరామ్ కళ్లుచికట్లు కమ్ముతున్నాయి. తన కొడుకు! ఈ చింపిరి వేషంలో తన యింట్లోనే పని చేస్తున్నాడా? సంధ్య వీడిని కోటయ్యకు ఒప్పగిస్తే తనకురాగానే ఎందుకు చెప్పలేదు?

శివరామ్ పరిస్థితి చూసి రాంబాబు అతడిని శాంతపరచాలని ప్రయత్నిస్తూ "చూడు నీవు మనసు కుదుటపరచుకొని వీడి విషయం ఆలోచించి మంచి ప్లాను వేసి బాగుపడేటట్లు చెయ్యి."

"అయ్యో! మా ప్లానులు? మా పుట్టబోయే బాబును మాంటెసరి స్కూల్లో వెయ్యాలనుకున్నాము. వాడికి ఏం డ్రెస్సులు వెయ్యాలో రాసి పెట్టుకున్నాము. వాడికి ఎలా మంచి శిక్షణ యిచ్చి పెంచాలో నిర్ణయించుకున్నాము. వాడు పెద్దవాడైన తరువాత ఏం చదివించాలో రోజూ చర్చించుకునేవాళ్లం.

సినిమాలకు 'భాగ్యశ్రీ' గుడ్‌బై

'మైనే ప్యార్‌కియా' చిత్రం ద్వారా పేరు సంపాదించుకున్న భాగ్యశ్రీ యిక ముందు సినిమాల్లో నటించ నంటోంది ఈ అయిష్టతకు కారణ మేమిటా అని ఆరా తీస్తే గృహస్థ జీవితంలోకి అడుగు పెట్టిందని, త్వరలో తల్లి కాబోతున్నదని తెలిసింది. అందుకే చిత్రాల్లో నటించాలన్న ఉత్సాహాన్ని చూపడం లేదట

కొంత మంది నటీనటులు యిలాగే చెప్పి తర్వాత మళ్ళీ చిత్రరంగంలోకి ప్రవేశించిన సంఘటన లెన్నో చూశాం. మరి భాగ్యశ్రీ తన మాట ఎంత వరకు నిలబెట్టు కుంటుందో చూడాలి!

మనశ్శాంతికి మందులా?

అలా రోజులు క్షణాల్లా గడిపాం. అటువంటి మా ముద్దు బిడ్డకు ఈ గతి పట్టింది?" పసివాడిలా వాపోయాడు శివరామ్.

"అబ్బబ్బ నీవు ధైర్యంగా ఉండాలి. నేనెంత కష్టపడి నీ కొడుకు ఆచూకీ సంపాదించానో తెలుసా? అబ్బాయిని ఇప్పుడెలా చదివించాలో నీవు ఆలోచించు. నేను సంధ్యను కూడా వెతుక్కొస్తాను. అన్నిటికీ బెంగ పెట్టుకుని పరిస్థితులను ఇంకా దిగజార్చకు. వింటున్నావా?"

దీనంగా చూశాడు శివరామ్.

"నీవు ఊ అంటేగాని నేను వెళ్లను. మళ్లీ నేను వచ్చేసరికి నీ కొడుకును పూర్తిగా వేష భాషల్లో మార్చివెయ్యి. చదువు ప్రారంభించు. వెళ్తాను మరి" అన్నట్టు ఆ కోటయ్యను ఇంట్లోంచి వెళ్లగొట్టు"

శివరామ్‌ను వెనక్కు తిరిగి చూడకుండా గబగబా అడుగులు ముందుకు వేశాడు రాంబాబు.

హాస్పిటల్లో సంధ్యను చూడగానే అతడి గుండెజారినట్టయింది.

సంధ్య చిక్కిపోయింది. ఆహారం సరిగా తీసుకోదు. డాక్టర్లు కోప్పడి ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఆమె దేనికోసమో ఆరాటపడుతున్నది. ఏదో కావాలని నర్సులను వేడుకుంటున్నది.

"మీకోసం ఎవరో వచ్చారు చూడండి" నర్సు రాంబాబును వేలు పెట్టి చూపించింది.

సంధ్య దిగ్గున లేచి కూర్చుంది. "ఎవరు మీరు? నాకోసం ఏదైనా తెచ్చారా?"

రాంబాబు గుండె గతుక్కుమన్నది.

"మీరెవరు? ఏం పేరు? ఇక్కడెందుకున్నారు?" సంధ్యనడిగాడు ఏం చెప్తుందోనని.

"నేనా? ఇక్కడ నన్నెందుకు చేర్చుకున్నారో తెలియడం లేదు. వీళ్లు నాకు కావలసిన మందు ఇవ్వటం లేదు. నా మాట ఎవరూ వినిపించుకోరు. నన్ను బయటికి వెళ్లనీయరు" బిగ్గరగా ఏడ్చేసింది.

"మీ పేరు? ఎక్కడుండేవారు?"

తల తడుముకుంటూ మెల్లగా తనేం పని చేసేదీ ఎక్కడుండేదీ చెప్పింది.

"అలాగా మీరు శివరామ్ భార్య కదూ?"

"అవునవును. ఆయనెక్కడున్నారో తెలుసా?"

"తెలుసుకోవాలి. అందరికీ ఉత్తరాలు రాయాలి"

"అయ్యో నేను రాసి రాసి విసిగిపోయాను. ఎక్కడున్నారో తెలియదు. కొన్ని ఉత్తరాలుతిరిగి వచ్చాయి. చివరికి అతడి ఇంటికి రోజుకొక ఉత్తరం రాశాను. అవన్నీ ఎటు పోయాయో? ఇంక నిరాశ చేసుకున్నాను. ఆ పిల్లవాడిని శివరామ్ ఊరు వెళ్లి పనివాడికి రెండువేల రూపాయలతో ఇచ్చి, ఆయన ఎప్పుడు వస్తే అప్పుడు అందజేయమన్నాను. ఏం చెయ్యను? నా బాబు బంగారు భవిష్యత్తు ఏమయిందో? ప్రాణంలో ప్రాణమనుకున్న శివరామ్ ఏమయ్యాడో?" వెక్కి వెక్కి ఏడ్చింది. మరి కాసేపటికి కాళ్లూ చేతులూ కొట్టుకుంటూ గిలగిల్లాడిపోయింది.

రాంబాబు నర్సును పిలిచాడు. ఆమె డాక్టర్ చెప్పినట్టుగా ఒక ఇంజక్షను ఇచ్చింది.

"ఈమె రోజూ ఇలా ఇంజక్షన్లు తీసుకుంటూ ఉండవలసిందేనా? ఈమె పరిస్థితి ఎప్పుడు మెరుగవుతుంది? ఆహారం ఏమిస్తున్నారు?" రాంబాబు డాక్టర్ కూర్చున్న గదిలోకి వెళ్లాడు.

"ఆమె ఇప్పటి పరిస్థితికి మూల కారణం తన ఆత్మీయులు ఏమయ్యారో నన్న ఆందోళనని కదా మనముకిందటిసారి కలుసుకున్నప్పుడు అనుకున్నాము? వాళ్లల్లో ఒక్కరయినా ఈమె కంటికి కనుపిస్తే మానసిక పరిస్థితి క్రమంగా బాగుపడవచ్చు. ఆహారం చాలినంత తీసుకుంటే శారీరకంగా ఎప్పటి మాదిరి కావచ్చునని నా అభిప్రాయం" అన్నాడు డాక్టర్.

"రేపు నేను వస్తానని చెప్పండి. మీరన్నట్టుగా ఆత్మీయుల కలయికతో బాగుపడుతుందేమో?" రాంబాబు మరునాడు శివరామ్‌తో మాట్లాడి పిల్లవాడిని తీసుకువెళ్లాడు.

అప్పుడే బలవంతంగా కప్పు పాలు రెండు పళ్లూ తీసుకుని మంచమ్మీద పడుకుని కిటికీలోనుంచి బైటికి చూస్తోంది. ఎర్రటి పూలు పూసే పెద్ద పెద్ద చెట్లుగుండా మెరుపుల్లాకనబడే సూర్యకిరణాలు ఆమె గదిలోకి తొంగి చూస్తున్నాయి.

రాంబాబు గదిబైట పిల్లవాడిని నిలబెట్టి తనుమాత్రమే లోపలికి వచ్చి "సంధ్యగారూ? ఇవాళ ఎలా ఉన్నారు?" అడిగాడు.

కిటికీలోనుంచి బైటికి చూస్తున్న ఆమె గిరుక్కున పక్కకు తిరిగి రాంబాబును కొత్తవాడిని చూసినట్టు చూసింది.

"నేను నిన్నా మొన్నా వచ్చానుకదండీ. నన్నప్పుడే మరిచిపోయారా? శివరామ్ సంగతి మీరు రాసిన ఉత్తరాల సంగతీ అంతా చెప్పారు కదండీ" ఇంకా జ్ఞాపకం రాలేదా?

"ఆ. వచ్చింది. నా మనసు పాడయిపోయిందని చెప్పానుగా. పెళ్లి అయినప్పటి నుంచీ- మా చిన్న కుటుంబాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని ఎన్ని కలలు కన్నాను? అన్నీ ఇట్టే కరిగిపోయాయి. బేబీని శివరామ్ యింట్లో నౌకరికి ఇచ్చేశాను. ఇక నాకేం మిగిలింది? సర్వం పోగొట్టుకున్నానండీ. ఇంక నాకెందుకీ జీవితం? నాకు చావాలని ఉంది. ఎవరూ నన్ను చావనివ్వరు. నదిలో పడితే ఎవరో బైటకి తీసి చివాట్లు వేసి పంపించారు. నిద్ర మాత్రలు మింగితే మరెవరో చూసి హాస్పిటల్లో చేర్చి స్టమక్ వాష్ ఇప్పించారు. అది పోలీసు కేసయింది. దానిలో నుంచి బైటపడే సరికి తలంతా తిరిగిపోయింది. ఇంక ఇప్పుడు జరిగినదంతా మరిచిపోవాలని...."

"మీరు జీవితంలో ఏం పోగొట్టుకున్నారో ఇప్పుడు నాకు బాగా అర్థమయింది. మిమ్మల్ని మీవాళ్లదగ్గరికి చేరుస్తాను. కాని- మీరు డాక్టర్లు చెప్పినట్టు విని మంచి ఆహారం మందులు తీసుకొని ఆరోగ్యాన్ని ముందు బాగు చేసుకోవాలి. బాగు చేసుకుంటానని నాకు మాట యిస్తే మీకు నేను చేసిన వాగ్దానం నెరవేరుస్తాను. మాట యివ్వండి."

ఆమె తల తిప్పుకుని మౌనం వహించింది.



రాంబాబు పిల్లవాడిని తీసుకువచ్చి ఆమె ఎదురుగా నిలబెట్టాడు.

"ఇటు చూడండి. ఈ పిల్లవాడు మీకిం తకు ముందు తెలుసా?"

ఆమె అతడిని పై నుంచి కింద వరకూ చూసి ఊహూ అంటూ తల తిప్పింది.

"బాగా ఆలోచించి చెప్పండి. మీ దగ్గ రగా కూర్చోబెట్టుకుని చూడండి."

ఆమె అతడుతనదగ్గరికి రాగానే "ఇంత పెద్దవాడు కాదండి నా బాబు" అన్నది మూతి విరుస్తూ.

"పన్నెండు పదమూడు సంవత్సరాల క్రిందట సంగతని మీరే చెప్పారు. మీరు బిడ్డతో తీయించుకున్న ఫొటో ఇదిగో. రిజిస్ట రులో రాసిన వివరాలివి. పిల్లవాడిని గురించిన వివరాలు చదువుకుని మరోసారి చూడండి"

ఆమె దిగ్గున లేచి కూర్చుని చెవి వెనక వున్న పుట్టుమచ్చను వెతికి చూసింది. చేతికి ఆరవ వేలుందా లేదా అనిచేత్తో తాకి చూసింది.

"నా బాబు ఇంతవాడైనాడా? పేరే మిటి బాబూ?"

"పేరు ఎవరు పెడతారు? తల్లీ తండ్రీ కలుసుకున్నప్పుడు కూడబలుక్కుని ముద్దుగా బిడ్డకు పేరు పెడతారు. మీరు వస్తేగాని ఆ పని జరగదు. ఏమంటారు? ఇంటికి వస్తారా? ఇంట్లో మందులుండవు. ఇంజక్షన్లు ఇచ్చే నర్సులుండరు. బాగా ఆలోచించుకోండి"

"వీడు నిజంగా నా బిడ్డే అయితే తప్ప కుండా వస్తాను."

"ఇంకా నిజం ఎట్లా ఉంటుంది? శివ రామ్‌ను చూసినా ఇలాగే అంటారా?"

"ముందు చూడనీయండి"

వెంటనే డాక్టర్ దగ్గరికి వెళ్లి ఆమెను కొన్నిగంటలపాటు ఇంటికితీసుకు వెళ్లటానికి పర్మిషను తీసుకున్నాడు. టాక్సీలో ఆమెనూ పిల్లవాడినీ ఇంటికి తీసుకువచ్చాడు.

శివరామ్ వీధి వరండాలో కూర్చుని పేపర్ చూస్తున్నాడు. కారుచప్పుడు విని గేటువంక దృష్టిని నిలిపాడు.

కారులో నుంచి దిగిన సంధ్య ఆ యింటిని బాగా పరికించి చూసింది. తను చూసిన ఇల్లే. ఆ చెట్లూ ప్రహరీగోడ వాకిటి మెట్లూ ఎప్పుడో చూసినట్లే ఉన్నాయి. వాటి నన్నిటినీ గుర్తు పట్టిన చిహ్నాలు ఆమె ముఖంలో కనబడ్డాయి. వాటిని గమనించిన రాంబాబు ముఖంలో చిరునవ్వులు చిందాయి.

ఆమె అటూ ఇటూ చూసి ఔట్‌హౌ స్‌లోకి తొంగి చూసింది. కోటయ్య గదిలో ఒక మూలకు పడుకుని ఉన్నాడు. అత డిప్పుడు పని చేయటం లేదు. మరునాడు ఊరికి వెళ్లాలని నిశ్చయించుకున్నాడు.

సంధ్య అతడిని బైటికి రమ్మని వెర్రికేక పెట్టింది.

Statement about Ownership and other Particulars about Newspaper,

ANDHRA SACHITRA VARA PATRIKA

Form IV [See Rule-8]

1 Place of Publication VIJAYAWADA

2 Periodicity of Publication. WEEKLY

3 Printer's Name S Nageswara Rao
Whether Citizen of India Yes
Address 1, Luz Avenue, Mylapur, Madras 600 004

4 Publisher's Name. S. Nageswara Rao
Whether Citizen of India: Yes
Address· 1, Luz Avenue, Mylapur, Madras 600 004.

4. Editorial Adviser: S. Radhakrishna
Whether Citizen of India. Yes
Address 14-14-21, Mallikarjuna Rao street, Gandhinagar, Vijayawada-3

6 Names and Addresses of Individuals who own the News paper and partners or share holders holding more than one percent of the total capital.
(1) Name. S Kamakshamma, 1, Luz Avenue, Mylapur, Madras 600 004, (2) S Radhakrishna, Address 14-14-21, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3, (3) Name· S Nageswara Rao, Address· 1, Luz Avenue, Mylapur, Madras 600 004, (4) Name. S. Rajeswari, Address. 14-14-21, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3, (5) Name S. Seshamma, Address: 1, Luz Avenue, Mylapur, Madras 600 004, (6) Name: G.V. Subba Rao, Trustee Amrutha Dharma Nidhi, Address 42-45 Luz Church Road, Madras 600 004, (7) Name. S. Ramayamma, Address 1, Luz Avenue, Mylapur Madras 600 004, (8) Name· P. Satyanarayana, Address: Plot No. 28, Bhagyalakshmi Nagar, (Behind Kalpana Talkies), Hyderabad 500 380, (9) M/s. Sambhu Prasad & Sons P Ltd 63, Rayapettah High Road, Madras 600 004, (10) Mr. M S. Kini, 1-9-1122/3/1, Dayananda Nagar, Hyderabad 500 004, (11) Sri V. Sundaram, No. 20 First Main Road, Thiruvanmiyur, Madras 14, (12) Sri R. Gopalakrishnan, 79 Venkateswaranagar, Kottivakkam, Madras 600 041, (13) Sri S Sreeramamurthy, 63 Rayapettah High Road, Madras 600 004, (14) Master S.V.S. Arvind, 1, Luz Avenue, Madras 600 004, (15) Smt P. Nageswaramma, 1, Luz Avenue, Madras 600 004, (16) Dr. P.S.N Murthy, 8-2-322, Banjara Hills, Hyderabad, (17) Sri Venkatarao Kordale, 1-1-593/2, Gandhinagar, Hyderabad 38, (18) Smt Ganti Kamakshi, Plot No. 7, 146, Luz Church Road, Mylapur, Madras-4.

1 S Nageswara Rao hereby declare that the Particulars given above are true to the best of my knowledge and belief

S. NAGESWARA RAO,
Signature of Publisher

1-3-1990

పైవారమే • ఇంటింటికి శాపం ఇల్లాలే! పొట్టచెక్కలయ్యే సీరియల్!

తల గుడ్డ చుట్టుకుంటూ కోటయ్య బైటికి వచ్చాడు. ఆమెను చూడగానే అతడి గుండె గుబగుబలాడింది.

సంధ్య అతడిని బాగా పరకాయించి చూసి "నేకానాడు నా బాబును రెండు వేల రూపాయలతో ఇచ్చాను. నా బాబును నాకిచ్చెయ్యి" అరిచింది గట్టిగా.

"అయ్యగారికి అప్పగించానమ్మా. చూసుకోండి. ఆరవవేలు- చెవివెనక పెద్ద పుట్టుమచ్చ" అన్నాడు చేతులు జోడిస్తూ.

వెంటనే రాంబాబు వచ్చి "నేనడిగినప్పుడు సరిగా ఎందుకు జవాబు చెప్పలేదు? అయ్యగారికిరాగానే ఎందుకు ఒప్పచెప్పలేదు?" గద్దించాడు.

కోటయ్యకు నిజం చెప్పక తప్పలేదు. పిల్లవాడని నేను పెంచుకుంటే ముసలితనానికి ఇంత కాచిపోస్తాడని ఆశపడ్డాను బాబయ్యా కాళ్లమీద పడ్డాడు.

"నీవు చేసిన క్షనికి జైలుకు పంపాల్సింది. కాని- మీ అయ్యగారు మంచివాడు కనుక బతికిపొయ్యావు పో" రాంబాబు సంధ్యతో వెనక్కు తిరిగాడు.

మెల్లగా మెట్లెక్కుతూ ఇటూ అటూ చూసింది సంధ్య. వరండాలో నాలుగు కుర్చీలు వేసి ఉన్నాయి. ఒక దాని మీద తల వెంట్రుకలూ గడ్డం నెరసిపోయిన శివరామ్‌ను చూస్తూ నిలబడి పోయింది.

శివరామ్ సంధ్యనే విస్మయంతో చూస్తున్నాడు.

"అట్లా చూస్తూ నిలబడి పోయారేం? ఇతడు శివరామండీ. ఇలా కూర్చోండి. ఏమిటి అలా చూస్తావేం? సంధ్యా అని పిలిచి పలకరించు" రాంబాబు శివరామ్ భుజంతట్టాడు.

"శివరామా? కాదు. శివరామ్ ఎప్పుడూ ట్రిమ్‌గా డ్రెస్ చేసుకుంటాడు. స్మార్ట్‌గా ఉంటాడు. ఇలా జుట్టు నెరిసి పోలేదు అతడికి. గడ్డం పెంచటమంటేచాలా అసహ్యం."

"మీరు శివరాన్‌ను చూసి ఎంత కాలమయింది! ఈ లోపల తల వెంట్రుకలు నెరసిపోవా? విరక్తి కొద్దీ అశ్రద్ధగా బట్టలు వేసుకుంటున్నాడు. గడ్డం పెంచాడు. అతడి పోలికలేమయినా మారిపోయాయా? లేదు" అంటూ సంధ్యతో శివరామ్ తీసుకున్న ఫొటో తీసుకువచ్చి చూపించాడు.

బాగా చూసింది సంధ్య "పెళ్లయిన రెండు నెలలకు ఈ ఫోటో తీయించుకున్నాము. చూడండి దీనిలో ఎలా ఉన్నాడో?" వెక్కి వెక్కి ఏడ్చింది సంధ్య.

శివరామ్ నిర్విణ్ణుడైపోయాడు. నోటి నుంచి మాట రావటం లేదు.

రాంబాబు ఆశించిన ఫలితం ఇది కాదు. సంధ్యను అనాటికి హాస్పిటల్‌కు తీసుకుపోవటమే మంచిదనుకుని ఆమెను టాక్సీలో

స్వాగతం

నిత్యం నిప్పులుకనే
నేలలో
ఎన్నాళ్ళు నీళ్ళు చల్లుతారు
నిత్యం నిజాలుకనే
భూమిలో
ఎన్నాళ్ళు కళ్ళు కప్పుతారు!
పేగులు చేసిన
తిరుగుబాటును
వెన్నెముక చూపిస్తుంది
సాయుధులై
నిలిచిన వారికి
స్వాగతం పలుకుతుంది!

—అడిగోపుల వెంకటరత్నమ్

తీసుకువెళ్లి డాక్టర్‌తో జరిగినదంతాచెప్పి అప్పగించాడు.

మరునాడంతా శివరామ్ దగ్గర కూర్చుని "ఓపిక పట్టరా నాయనా. నే చెప్పినట్టు విని రేపు సాయంకాలం వరకూ సిద్ధంగా ఉండు. నేను టాక్సీ తీసుకు వస్తాను" ఊరడిస్తూనే ఉన్నాడు.

సాయంత్రం ఐదు గంటల వేళ సంధ్య తన గదిలో కూర్చుని నర్సు చేత తల దువ్వించుకుంటున్నది. ఆమెను కుదురుగా కూర్చోబెట్టి తల దువ్వటానికి రెండు గంటలు పట్టింది నర్సుకు.

అంతలో ఆ గదిలోకి ఒక యువకుడు ఆధునిక వేషధారణలోనూ, పన్నెండు పదమూడేళ్ల పిల్లవాడు మరింత ఆకర్షణీయమైన వేషంలో నిగనిగలాడే కాళ్ళ మూస్‌తో అడుగు పెట్టాడు.

సంధ్య వాళ్లను చూసి దిగ్గున లేచి నిలబడ్డది.

"సంధ్యా నేను శివరామ్‌ను. వీడు మనబ్బాయి. చూడు. ఎలా వున్నాడో" సంధ్యను మంచమ్మీద కూర్చోబెట్టి తనూ కూర్చుని పిల్లవాడిని దగ్గరగా ఆమె ఎదుట నిలబెట్టాడు.

సంధ్య ఆలోచిస్తున్నట్టు కనబడ్డది. ఏదో జ్ఞాపకం తేచ్చుకోవటానికి నొసలు చిట్లించింది.

"సంధ్యా నీవిక్కడున్నావేమిటి? మాసిన చీరే కట్టుకున్నావెందుకు? ఎన్నాళ్లయింది ఇక్కడికివచ్చి?" అనునయంగా భుజమ్మీద చెయ్యి వేశాడు శివరామ్.

ఆ చేతి మీద తన చెయ్యివేస్తూ "నన్నిక్కడ నానా బాధలు పెడుతున్నారు. ఏదో తిండి పెడతారు. నా సంగతి ఎవరూ పట్టించుకోరు. అడిగినది ఇవ్వరు" ఏడుస్తూ అతడిని అంటుకుపోయింది..

"అయితే మనింటికి పోదాంరా. ముందు మన బాబును చూడు ఎంత పెద్దవాడయ్యాడో? వీడిని నీ దగ్గర కూర్చోబెట్టుకో పలకరించు."

"వీడు- వీడు- మన బాబా? నా బాబును ఎన్నాళ్లనుంచో చూడాలనుకుంటున్నాను. ఎవరూ చూపించరు శివరామ్. ఈ మాట చెప్పు? నీవు వస్తానని రాలేదేం? వస్తే బాబును చూపిద్దామనుకున్నాను. నీవు రాలేదు. ఎవరికో ఇచ్చేశాను. నీకెక్కడ దొరికాడు? బాబూ బాబూ నాన్నరా నాన్న!! అంటూ పిల్లవాడిని గుండెకు హత్తుకుంది."

"సంధ్యా మనింటికి పోదాంరా. వీడూ నీవూ నేనూ అక్కడుందాము. నీ బట్టలుసర్దుకో. లే."

"నాకు బట్టలు లేవు. వాళ్లు మంచి బట్టలివ్వరు. కొనిస్తావా మంచి చీరెలు?" చిన్నపిల్లలా అడిగింది.

ఆమె మాటలకు శివరామ్‌కు మతి పోయినట్లవుతోంది. అంతకు ముందే రాంబాబు, ముందు ముందు ఎదుర్కోవాల్సిన అంశాలను చెప్పి ఉంచటం చేత నిగ్రహించుకుంటున్నాడు.

అంతకు ముందు నర్సు వేసిన జడను విప్పేసి శివరామ్‌కంటె ముందుగా గడపదాటింది సంధ్య.

"అయ్యో సంధ్యా. మన బాబు! వాడు లేకుండా ఇంటికి ఎలా వెళతాం? వాడి చెయ్యి పట్టుకో" బాబు చేతిని ఆమె చేతిలో పెట్టి వాళ్ల వెనక నడిచాడు శివరామ్.

కారు కదిలే వరకూ వరండాలో నిలబడి, నర్సులకూ ఆయాలకూ ఇనామ్‌లిచ్చి డాక్టరు బిల్లు చెల్లించి తన యింటికి వెళ్లిపోయాడు రాంబాబు.

నాలుగు నెలలయిన తరువాత వచ్చిన

రాంబాబును చూసి "మీరే మధ్య రావటం లేదేం? మా అబ్బాయిని చూశారా? బాగా చదువుతున్నాడు. మేమిద్దరం కలిసి ఒక స్కూలు పెట్టాలనుకుంటున్నాము. మా బాబుతోపాటు పది మంది చదువుకుంటారు. నేను నాకొచ్చిన సంగీతం మా బాబుకు నేర్పుతున్నాను. గ్రహింపు శక్తి ఉండటం చేత బాగా నేర్చుకుంటున్నాడు. బాబూ. ఒకపాట పాడరా. వీరు వింటారు." అంటూ సాదరంగారాంబాబును ఆహ్వానించింది. కాఫీకప్పు చేత పట్టుకుని శివరామ్‌తో మళ్లీ అక్కడికి వచ్చింది.

"ఏమండోయ్. మీతో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి. మేమిద్దరం నిరుద్యోగులం. మా ఉద్యోగాలు పోయాయి" అంటూ తేలికగా చెప్పింది.

ఆమెను ఒక్క నిమిషమయినా వదిలి పెట్టకుండా వెంబడే ఉండమని రాంబాబు చేసిన హెచ్చరిక ననుసరించి శివరామ్ అన్నాడు- "అవును రాంబాబు స్కూల్ పెట్టి నడిపితే సంధ్య ఎప్పుడూ నా దృష్టిని దాటి పోదు. అదీగాక- ఏం ఉద్యోగాలు అవి? తల అమ్ముకున్న ఉద్యోగాలు గాని?"

"అవునండీ! మాకిద్దరికీ ఇది నచ్చింది. మనం స్వతంత్రంగా బతకచ్చు" అన్నది సంధ్య శివరామ్ పక్కన నిలబడి.

బాబు వాళ్లిద్దరి మధ్య నిలబడి ఉన్నాడు.

రాంబాబు ఆదృశ్యమే చిరస్థయి కావాలని కాంక్షిస్తూ "అబ్బాయికి మంచి పేరు పెట్టి రేపు నాకు చెప్పండి" అంటూ లేచాడు.

ఆ మరునాడు రాంబాబు వచ్చేసరికి శివరామ్ గాభరాగా ఇల్లంతా తిరుగుతున్నాడు. రాంబాబు శివరామ్‌ను చూడగానే సంధ్య ఏదో చేసే ఉంటుందని ఊహించాడు. పలక

మనశ్శాంతికి మందులా?

రించకుండా నిలబడ్డాడు.

"చూశావురా. నీవు చెప్పినట్టుగానే సంధ్య వెంట వెంట తిరుగుతూ వీధి వాకిలికీ పెరటివాకిలికీ తాళాలు వేస్తున్నాను రాత్రిళ్లు. రెండురోజుల నుంచీ మామూలు మనిష యిందికదా అనుకుని తాళాలు వెయ్యలేదు. ఏరాత్రివేళ వెళ్లిందోగాని నా జేబులో ఉన్న ఏభయి రూపాయలు తీసుకుని తలుపులు తెరిచి వెళ్లిపోయింది. నేను పొద్దున లేచి చూస్తే కనబడలేదు. ఇక్కడ ఎవరిని అడగను? అక్కడికీ నౌకర్ని పంపించాను చూడమని. మనిషి బాగుపడిందని సంతోషపడినంత సేపు పట్ట లేదు' చిన్నబోయిన ముఖంతో కుర్చీలో కూలబడ్డాడు శివరామ్.

"అబ్బాయేడీ?"

"ఇంకా నిద్ర లేవలేదు'

"లేచినప్పుడు పాలు టిఫిన్ ఇవ్వమని నౌకరుకు చెప్పి ఇల్లుతాళం వేసి నాతోరా చూద్దాం" శివరామ్‌ను తన స్కూటర్ మీద మందులషాపుల దగ్గరికి తీసుకెళ్లాడు రాంబాబు.

ఆడవాళ్లెవరూ మందులు కొనటానికిరా లేదని చెప్పారు. ఆ ప్రాంతంలో సందులన్నీ తిరిగారు. మురికిపేటకు పోయేదారిలో ఒక పిల్లవాడు కనబడ్డాడు.

రాంబాబు వెంటనే స్కూటర్ దిగి ఆ పిల్లవాడిని పిలిచి "ఎక్కడి నుంచి పరుగెత్తుకుంటూ వస్తున్నావు? నీ ముఖంలో ఆ భయమేమిటి?" రెండు చేతులూ పట్టుకుని చెంపమీద వేశాడు.

కొంత సేపు మొరాయించి, ఏడుస్తూ చివరకు చెప్పాడు. అతడు మందుల దుకాణంలో ఊడ్చేవాడట. సంధ్యను వర్ణించి "ఆమె ఒక మందు ఇవ్వమని నాకు రెండు రూపాయలు కూడా ఇచ్చింది. ఈ మందులు కావాలనిచాలా మందిచాటుగా వచ్చి అడుగుతారు. వాళ్లకోసం కొన్ని నా దగ్గర ఉంచుకుంటాను. ఈ అమ్మ నాదగ్గర నాలుగయిదు కొన్నది. ఇవాళ రెండుకొన్నది" అన్నాడు రాంబాబును చూసి భయపడుతూ.

"ఆమె ఎటు వెళ్లిందో తెలుసా? చెబితే నీకు రూపాయిస్తాను' ఆశ పెట్టాడు రాంబాబు.

"ఆ వీధి వెంట వెళ్లింది. ఆమె దగ్గర ఒక సూది ఉంది. దాంట్లో ఈ మందు ఎక్కించి ఎవరిచేతనయినా గుచ్చించుకుంటుంది"

ఆ వీధిలోకి వచ్చి కలుసుకునే సందుచివర గోడకానుకుని కళ్లు మూసుకుని ఉంది సంధ్య.

పిలిస్తే పలికే స్థితిలో లేదు సంధ్య.

శివరామ్‌కుధైర్యం చెప్తూ వచ్చిన రాంబాబుకే ధైర్యం దిగజారిపోయింది.

"ఇంక ఈమెను మనం కాపాడలేము' సన్నగా గొణిగాడు రాంబాబు.

ఒక ఆటో తీసుకువచ్చి ఇద్దరూ పట్టుకుని ఆమెను ఎక్కించారు. శివరామ్ ఆమెను గట్టిగా పట్టుకుని కూర్చున్నాడు. ఆటో వెళుతుంటే రాంబాబు "ఈమె ఇక ఇంతే. బ్రతుకు నాశనం చేసుకుంది. శివరామ్ జీవితంలో మిగిలింది ఆ పిల్లవాడు. ఒక నిండు సంసారంలో- పండు వంటి కాపరంలో- మందులు జొరబడి నాశనం చేశాయి" శివరామ్ మీద విరుచుకుపడ్డ సమస్య తనమీద పడినట్లే విలవిల్లాడిపోయాడు రాంబాబు.

(అయిపోయింది)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

మహిళా మండలి అధ్యక్షురాలు "రాధ"కి త్రిమూర్తుల భార్యలందించిన విలువైన (?) సందేశాలు- నారీ లోకానికే కాదు అందరికి నవ్వుల వెలుగులు- అడుగడుగునా కడుపుబ్బ నవ్వించే సంభాషణలతో శాంతికుమార్ అందించిన హాస్య నవల.

"నవ్వుల నదిలో..."

త్వరలో ప్రారంభం